# బీఆర్‌ఎస్‌తో మరింత అభివృద్ధి

■ బీఆర్‌ఎస్‌లో చేరిన వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు ■ వంగూరులో ఆహ్వానించిన విప్ గువ్వల

వంగూరు, నవంబర్ 15: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందని, దీన్ని గుర్తించిన ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో భారీగా చేరుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. వంగూరు మండల కేంద్రానికి చెందిన రజక, ముదిరాజ్, మున్నూరు కాపుకు చెందిన సుమన్, కృష్ణ, జంగయ్య, వెంకటేశ్, భీమయ్య, అరవింద్, మధుతో పాటు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం మండలం లోని కోనా పూల్‌లో విప్ గువ్వల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు వేసి విప్ గువ్వల పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరో 20మంది కాంగ్రెస్ కార్యకర్తలు మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు గణేశ్‌రావ్, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ హమీద్‌తో పాటు ఎల్లాగౌడ్, ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.



విప్ గువ్వల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వంగూరు కాంగ్రెస్ కార్యకర్తలు

## బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు



సింగారం పరమేశ్‌ను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గువ్వల రమేశ్

అచ్చంపేట రూరల్, నవంబర్ 15: మండలంలోని గుంపన్‌పల్లికి చెందిన 15మంది బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలను 20రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి పార్టీలో కలుపుకోగా, మంగళవారం రాత్రి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో తిరిగి బీఆర్‌ఎస్ సొంత గూటికి మాజీ మున్సిపల్ చైర్మన్ కేతవత్ తులసీరాం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రతన్‌సింగ్‌తో పాటు 15 మంది యువకులు చేరారు. అలాగే సింగారం గ్రామానికి చెందిన పరమేశ్ చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే బాలరాజు బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో సింగారం ఎంపీటీసీ వర్దం నారమ్మతిరుపతియాదవ్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు శేఖర్, నాయకులు శ్రీను, బొల్లు రమేశ్ ఉన్నారు.

## గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యం



అగ్రహారంతండాలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చారకొండ, నవంబర్ 15 : అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హ్యాట్రిక్ గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పథకాలు ప్రతి ఇంటింటికీ తీసుకెళ్తామని అగ్రహారంతండా సర్పంచ్ నేనావత్ ప్రశాంత్‌నాయక్, ఎంపీటీసీ నేనావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలం లోని అగ్రహారంతండాలో విప్ గువ్వల బాలరాజు మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్‌తో అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. తండాలను ప్రత్యేక జీపీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధిపథంలో నడిపించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాంలా ల్‌నాయక్, రాజునాయక్, జూమ్లానాయక్, పరశులాల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాలకూ అండగా బీఆర్‌ఎస్

- అచ్చంపేటలో దివ్యాంగుల ఇంటింటి ప్రచారం
- బీఆర్‌ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ ముందుకు



దివ్యాంగుల తరఫున ప్రచారం చేస్తున్న సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్

అచ్చంపేట టౌన్, నవంబర్ 15: అచ్చంపేట పట్టణంలో దివ్యాంగులు ఇంటింటి ప్రచారం చేపట్టి, గడప గడపకూ వెళ్లి బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలను వివరించాలని జిల్లా అధ్యక్షుడు, రాజశేఖర్ అన్నారు. బుధవారం పట్టణం లోని ప్రతి గడపకు వెళ్లి ప్రతి ఓటరుకు తెలంగాణ ప్రభుత్వం హయాంలో అమలుపరిచిన సంక్షేమ పథకాలను వివరించారు. గత ఎన్నికల మానిఫెస్టోలో ఉన్న పథకాలే కాకుండా అదనంగా ఇచ్చిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని వివరించారు. మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు హక్కున చేర్చుకొన్న ఏకైక ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అని అన్నారు. వారికి కావాల్సిన మౌలిక వసతులు సమకూరే విధంగా కార్యాచరణ రూపొందించి వితంతు పింఛన్‌లు, వృద్ధాప్య పింఛన్‌లు, వికలాంగుల పింఛన్‌లు పెంచి వారికి అండగా ఉందన్నారు. ఇదే పంథాలో మనం ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేస్తే మన బతుకులు బాగుపడతాయని వివరించారు. ఈఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ముచ్చటగా మూడో సారి గువ్వల బాలరాజును భారీ మెజార్టీతో విజయాన్ని అందించాలని అన్నారు. ప్రచారంలో వికలాంగుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గువ్వలను మళ్లీ గెలిపించుకుందాం



అమ్రాబాద్ చింతోనిపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అమ్రాబాద్, నవంబర్ 15: అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. బుధవారం అమ్రాబాద్, పదర మండలాల్లోని అమ్రాబాద్, చింత లోనిపల్లి, పదర, వంకేశ్వరం తదితర గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి గువ్వల బాలరాజును హ్యాట్రిక్ విజయంతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. సామాన్యుడి కలలను కేసీఆర్ నెరవేరుస్తున్నారని అన్నపూర్ణ పథకం, అందరికీ సన్నబియ్యం, ప్రతి ఇంటికీ రూ5లక్షల బీమా, రైతుబంధు తదితర పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగ్గురి నామినేషన్ల ఉపసంహరణ




నామినేషన్‌ను ఉపసంహరించుకుంటున్న అభ్యర్థి

అచ్చంపేటటౌన్, నవంబర్ 15: చివరి రోజు బుధవారం ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని అచ్చంపేట-82 రిటర్నింగ్ అధికారి గోపిరామ్ తెలిపారు. మొత్తం 14 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు.

## శ్రీశైల భ్రమరాంబకు హారం విరాళం

శ్రీశైలం, నవంబర్ 15: శ్రీశైల శ్రీభ్రమరాంబ అమ్మవారికి నిత్య పూజా కైంకర్యాలలో అలంకరించేందుకు హైదరాబాద్‌కు చెందిన జి. శ్రీరాములు రాజేశ్వరి దంపతులు బంగారు హారాన్ని బుధవారం ఆలయానికి విరాళంగా ఇచ్చారు. 29 గ్రాముల బరువు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఆలయ ఈవో పెద్దిరాజుకు అందజేశారు. అలాగే సంగారెడ్డికి చెందిన సి.రాములు కుటుంబసభ్యులతో కలిసి గో సంరక్షణ నిధికి రూ.లక్ష విరాళాన్ని ఆలయ పర్యవేక్షకురాలు హిమబిందుకు చెక్కు రూపంలో అందించారు. ఉభయ దాతలకు శ్రీభ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనాన్ని కల్పించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం శేషవస్త్రాలు, ప్రసాదాలు, జ్ఞాపిక, పత్రం అందజేశారు.

## గోఉత్పత్తులతో సకల శుభాలు

శ్రీశైలం, నవంబర్ 15: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న గోశాలలో తయారు చేస్తున్న గో ఉత్పత్తులను వినియోగించడం వలన మానవాళికి సకల శుభాలు కలుగుతాయని ఈవో పెద్దిరాజు అన్నారు. బుధవారం అమ్మవారి ఆలయం వెనుక పశ్చిమ మాడవీధిలో నూతనంగాఏర్పాటు చేసిన విక్రయశాలను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో దివ్యపరిమళ విభూతి, హోమ పిడకలు, గోమయ అగరుబత్తులు, యాంటీ రేడియేషన్ స్టిక్కర్లు, గో ఆర్క్, పళ్ల పొడితో పాటు వివిధ గోమయ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని ఆలయ అధికారులు తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో ఈఈ రామకృష్ణ, విశ్రాంత హార్టికల్చర్ డైరెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, ఉద్యానవన అధికారి లోకేశ్, ఏఈ భవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం

■ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి



మిట్టసదగోడులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



దేవదారికుంట తండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వంగూరు, ఉప్పునుంతల, నవంబర్ 15: గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కారుకు ఓటేసి ఎమ్మెల్యే గువ్వల బాలరాజును మరో సారి గెలిపించాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి కోరారు. బుధవారం మండలం లోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలం లోని మిట్టసదగోడులో బీఆర్‌ఎస్ నేత ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ కారుకు ఓటేస్తే వంట గ్యాస్ రూ.400కే లభిస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతయ్య, నాయకులు సాధిక్, చంద్రయ్యతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రచారం ముమ్మరం

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పునుంతల మండలం లోనిఆయా గ్రామాలలో బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. మండలం లోని పెనిమిళ్ల, వెల్టూర్, కంసానిపల్లి, కొరటికల్, ఉప్పునుంతల, పెద్దాపూర్, దేవదారికుంట తండా తదితర గ్రామాల్లో బుధవారం గడప గడపకూ వెళ్లి చేసిన అభివృద్ధి పనులను వివరించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవన్నారు. కార్యక్రమంలో నాయకులు పర్వతాలు, వసూరాం నాయక్, పాండు, పద్మనాభరెడ్డి, రమేశ్‌రెడ్డి, వెంకటయ్య, భాస్కర్, తిర్పతయ్య ఉన్నారు.

## శ్రీశైల మల్లన్న హుండీ లెక్కింపు

### రూ.మూడు కోట్ల యాభైఏడు లక్షల ఆదాయం

శ్రీశైలం, నవంబర్ 15: శ్రీశైల భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి అమ్మవార్ల హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో పటిష్ఠమైన నిఘా నేత్రాల మధ్య ఆలయ సిబ్బంది శివసేవకులు ఉభయ దేవాలయాలు, పరివార దేవతాలయాల హుండీలను లెక్కించారు. 34 రోజులుగా స్వామి అమ్మవార్లకు భక్తులు చెల్లించిన మొక్కులు, కానుకలు నగదు రూపంలో 3,57,88,078 రూపాయలు ఆదాయంగా వచ్చినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. వీటితోపాటు యూఎస్‌ఏ డాలర్లు 649, ఆస్ట్రేలియా డాలర్లు 440, మలేషియా రింగెట్స్ 50, సింగపూర్ డాలర్లు 10, కెనడా డాలర్లు 70, సౌదీరియాల్స్ 5, కత్తార్ రియాల్స్ 39, యూఏఈ ధీరమ్స్ 50 ఉన్నాయని అధికారులు తెలిపారు.